# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 13. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 14. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 15. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 16. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 18. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 20. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 21. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 22. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 23. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 24. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 25. | అర్ధానుస్వారం | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 28. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 29. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 30. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 31. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 33. | చంద్ర కార్టూన్లు | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 34. | విలువల వెల ఎంత? | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | ఐసిసియు (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 36. | శీలమా అది ఏమి? | అనామకుడు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 37. | ఘోష | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 38. | శంఖారావం | తురగా జయశ్యామల | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 39. | తెలుగు నాటక సాహిత్య-హాస్యరస పోషణ | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | బై...బై... పోలోనియా! (నవల) | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 41. | కథావాహిని - 2007 | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 42. | సైన్సు నడిచిన బాట *(విజ్ఞాన వ్యాసావళి)* | కవన శర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2008 | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 45. | అందేవ్ కథలు | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | శ్రీసుభా కథలు | శ్రీసుభా | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 47. | కథావాహిని - 2009 | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 48. | మా కుటుంబం *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 49. | కోతి రాతలు *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 50. | యవనిక | వై.యస్.లత కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** వద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# TOLET

## *Two Bed Room Family Portions in New Independent House*

*- Area : 1300 sq.ft. each*

*- North/East/West facing portions*

*- North and West Roads*

*- Car Parking*

*- Large Hall , Spacious Rooms and Kitchen*

*- Spacious Balconies and open areas*

*- Best Quality Wooden/Electrical/Sanitary and CP fittings/Flooring/Decorative Lighting etc*

*- Spacious Storage Areas*

## *READY FOR OCCUPATION*

Address :
Yadlapati's Home ; 1-9-286/2/P
Near Ramnagar Gundu
Vidyanagar ; Hyderabad - 500 044

Contact : 040 - 27071500 :: Mobile : 9948577517

సంపుటి : 9
సంచిక : 9
డిసెంబర్:2009

రచన ఇంటింటిపత్రిక

205

పేజీలు : 100
వెల :
రూ.25/-

ముఖచిత్రం : **ఆమె పాట** చిత్రకారుడు : **బాలి**

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు" ; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : పెద్ద కథలకి కాలం చెల్లినట్లేనా?
- టి. సంపత్‌కుమార్ 96

## కథలు

కథాపీఠం కథ :: ఈవెంట్ మానేజిమెంట్
- 'కుంతి' 12
చుక్క పొడిచింది - పాలెపు బుచ్చిరాజు 16
నేను చెప్పిన కథ - 'వనమాలి' 20
పిచ్చోడు - భమిడిపాటి గౌరీశంకర్ 24
వృత్తం - కె. వాసవదత్త రమణ 32
కథాపీఠం కథ :: ఆమె పాట - 'బాలి' 37
అనువాద కథ :: కొమాల
మళయాళం : సంతోష్ ఏచ్చికానం
తెలుగు : యల్.ఆర్.స్వామి 52
కథాప్రహేళిక కథ :: నెగటివ్ - సలీం 58
రుణం - కర్లపాలెం హనుమంతరావు 63
కథాపీఠం కథ :: రుణ చిత్రం- ఆవుల జయప్రద 72
కథాపీఠం కథ :: కలోనియల్ కజిన్స్
- జాన్సన్ చోరగుడి 85
ఇంటా - బయటా - సీతాసత్య 92
తేడా! - కోనే నాగ వెంకట ఆంజనేయులు 96

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ – 205
నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
సాహితీ వైద్యం – వసుంధర 42
రచనాసమీక్ష – పి.వి.ఆర్. 97

## సీరియల్ రచనలు

రాధాకళ్యాణం - అల్లాడ స్నేహలత 80

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు.....**

రాయవరపు ఆదినారాయణరావు : ఎలక్ట్రాన్ : శ్రీవల్లీ రాధిక : జంధ్యాల మాలతి : స్వాతి శ్రీపాద : ఆర్. శర్మ దంతుర్తి : గిడుగు రాజేశ్వరరావు తదితరులు

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.



**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా

**మార్కెటింగ్**

**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్, హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702

***సంపాదకుడు***
వై.వి.యన్.ఆర్.యన్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*







ఒక జీవితకాలంలో పద్ధెనిమిదేళ్ళు అత్యల్పం.

కానీ –

ఒక పత్రిక – అదీ ఒక మాసపత్రిక – జీవిత కాలంలో పద్దెనిమిదేళ్ళు అన్నది గణనీయం! అందులోనూ నిర్దేశించుకున్న కొన్ని విలువలకు కట్టుబడి 'రచన' మాసపత్రిక నిర్వహించడం అసిధారా వ్రతమే!

ఇందుకు దోహదపడిన అంశాలు ఎన్నో....! అందులో కొన్ని –

– పత్రికను తొలినాటి నుంచీ ఆదరిస్తున్న రచనాభిమానులు

– ప్రతిఫలాపేక్ష లేకుండా జవం, జీవం గల రచనలను అందిస్తున్న రచయితలు

– చందాదారులై కొంతలో కొంత ఆర్థిక పుష్టిని ఇంజెక్ట్ చేస్తున్న చందాదారులైన రచనాభిమానులు

– అప్పుడప్పుడూ ఆర్థిక పరిపుష్టికి ప్రకటనలు సంపాదించిపెట్టిన ఆత్మీయ మిత్రుల అభిమానం

– పత్రికను వివిధ ప్రదేశాలకు పంపిణీ చేసిన, చేస్తున్న మార్కెటింగ్ మరియు న్యూస్ ఏజెంట్ల సహాయ సహకారాలు

– పత్రికకు సొబగులు దిద్దే చిత్రాలు అందిస్తున్న వివిధ చిత్రకారులు, కార్టూనిస్టులు

– మంచి చెడూ తెలియజేస్తూ దిశా నిర్దేశం చేస్తున్న సలహాదారులు

– వివిధ రూపాలలో కొన్ని రచనలకు నగదు పురస్కారాలు అందజేస్తున్న పురస్కార ప్రదాతలు

– మరీ ముఖ్యంగా, వాయిదా చెల్లింపులు చాలా ఆలస్యం చేస్తున్నా, ప్రతినెలా సకాలంలో పత్రికను ముద్రించిపెడ్తున్న *'చరిత'* సుబ్బయ్యగారు

ఇలా ఇందరి సహాయ సహకారాలతో ఈ పద్దెనిమిదేళ్ళుగా అనేకానేక ఒడిదుడుకులతో, 'రచన' ను నిర్వహిస్తూ రావడం జరుగుతోంది. వాటిలో భాగంగా మొదటిసారిగా 1991 లోనూ, ఆ తర్వాత 1995 లోనూ, మరోసారి 2001 లోనూ పత్రికను రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ ఫర్ ఇండియా వారి దగ్గిర సరిక్రొత్తగా రిజిస్టర్ చేయాల్సి వచ్చింది. అయినా మొక్కవోని దీక్షతో ఇలాంటి ఇబ్బందులను మున్ముందు కూడా ఎదుర్కొంటూ, భరిస్తూ ముందుకు సాగాలన్నది మా ఆకాంక్ష! అభిలాష!!

**205**

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




Dear Sai garu
Namasthe.
Mee rachana in Rachana bhale navvu theppinchindi. Returning without seeing SOL and Viagara [pun] is relly great. Hats off to u for resisting the temptation which a very few people possess.
Greetings
g.c.jeevi@gmail.com (*Chennai*)
09710483908

మీ పత్రికలో డా॥ యల్లాప్రగడ సుబ్బారావు జీవితచరిత్ర ధారావాహికంగా ప్రచురించిన మీకు నా అభినందనలు. గతంలో డా॥ సుబ్బారావు గారి జీవితం గురించి, ఆయన అద్భుత కృషి గురించి, సమగ్రంగా వ్యాసం వ్రాద్దామనుకొన్నాను. కాని వివరాలు లభించకపోవ డంవల్ల విరమించుకొన్నాను. ఇప్పుడు శ్రీ కవనశర్మ వివరాలు సేకరించి వ్రాసినందుకు చాలా సంతోషం. ఆయనకు నా ధన్యవాదాలు!

డా॥ యల్లాప్రగడ చేసిన పరిశోధనలకు ఆయనకు నోబెల్ బహుమతి లభించవలసినది. (ఆరియో మైసిన్, హెట్రజాన్, ఫోలిక్ ఆసిడ్). కాని ఎందుకో ఇవ్వలేదు. కనీసం మనదేశంలో ఏదైనా మెడికల్ కాలేజీకి, సంస్థకి – మన ఆంధ్రప్రదేశ్‌లోనైనా – ఆయన పేరు పెట్టితే బాగుంటుంది.

*– డా. యం.వి. రమణారావు (శ్రీకాకుళం)*

**మెత్తని కవి**

శాయి సత్యవ్రతుడు అన్నాను మా వాడితో

ఎవరూ 'రావెల శాయి' బాబాయా అన్నాడు 'మాజిక్ జాక్'లో

కాదురా *'రచన'* శాయి....

ఎప్పుడూ నిత్యదర్శనం చేతిలో పొగరెట్టూ, నోట్లో (జర్దానో... సర్దానో) 'పాన్'తో ప్రత్యక్షమయే శాయి... ఈ నెల...చివరాఖరి పేజీల్లో ...వ్యంగ్య।హాస్య। కపోల కల్పనా శాయిగా ప్రత్యక్షమయాడు.

చిట్టెంరాజుకు (గి)మెరికల్లాంటి మాటలు రాసి....

ఆహా...అన్నాడు అర్ధనిమీలిత నేత్రాలతో...ఆవులింతకు తక్కువగా.

మనం పగల్లోనే వున్నాం కదా....వాళ్ళకు 'ఫోన్' చేసి పగ సాధిస్తుంటాను అప్పుడప్పుడూ.

కడుపుబ్బరం సుబ్బరంగా తగ్గించుకోడానికి....అమెరికా దాకా నా సందేహం / సందేహంగా వినిపించడానికి.

యాహూ మెసెంజరుల్లోంచి కూడా 'సైన్ఔట్' అయి....అదృశ్య మవుతూ ఎప్పుడూ 'ఆన్ చేసి వుండే' వెబ్ కెమెరా ల్లోంచి కూడా.

సాయి....నిత్యపారాయణ చేయతగ్గవాడు. కొన్ని రచనలోని సీ'రియల్' శీర్షికల్....అంతా మిథ్య తలంచి చూచినట్లు....'అస్తి–నాస్తి' విచికిత్సలో పాఠకుల్ని పడేసే....చేతల మాంత్రికుడు శాయి....నిశ్శబ్ద మౌని....శబ్దత్యాగి....

ఎందుకలా అనిపించింది.....

ఇటీవల చాలాకాలంగా....'పోటీ కూపన్'ల పరంపర....నాకు పెద్ద కార్టూన్ ట్యూన్ లాగా అనిపిస్తుంది...'మూ.ప్ర. ఒక జవాబు' ఇవ్వడం లేదు మొర్రో కోపమెందుకు? అని ప్రశ్నిస్తుంటాను... నవ్వాపుకోలేక ....అంతేకాక 'కథాప్రహేళిక'లో రచనల గూర్చి రాసి రాసి పాఠకుల చేతులు పడిపోయాయేగాని....ఆయా రచయితల *'నిర్దయా త్మక హృదయం'* ఎక్కడుందో తెలియదు. ఏ నెలా తీర్మానించబడవు .... పదుల సంఖ్యలో 'పెండింగ్ ఫైల్'లో పడ్డాయి. అదొక.... *'అఖండమైన తీర్పు ప్రక్రియ!'*

యద్దనపూడివారి 'నిర్మాణాత్మక' నిర్ణయాన్ని గూర్చి ఈ నెల (నవంబరు) మొదటి పేజీలో చూసి....హచ్చెరువొందాను. ఇంత కళాత్మక హృదయం ఉందా...శాయిగారికని. ఇంత కృషీవలుడా 'శాయి'గారని అని అనిపిస్తుంది. ఎవరైనా...అది చూస్తే....

'నా అభిప్రాయం' చెబుతారంతా....ఆ శీర్షికా...ఈ నెలలో లేదు... ఒకవేళ వున్నా....అది విదేశాత్మకమైపోతే....పేజీ నిండా ఆ కబుర్లే... చివర్లో ఆంగ్లంలో వారి చిరునామాతో...గుబాళిస్తూ.... డిసెంబరు కుంటుందో....క్షతగాత్రమౌతుందో తెలీదు.

*'రచన'* నిత్య పారాయణ గ్రంథంలా ప్రతినెలా సాక్షాత్కరిస్తుంది.

1950/60/70/80 దశకాల్లోని రచనలు సాక్షాత్కరిస్తూ....అప్పుడప్పుడూ అంతకన్నా ముందు కదుగేసి....వరదలా...సంతోష సాగరాల్లో మనలను ముంచేసే...విషయాలనందిస్తూ 'పాత'వి ...బంగారం కన్నా అమూల్యమైనవి, మేలుకోరినవి.

అలాంటిదే...ఈ *'యోగ్యతాపత్రం'.* అసలు కథా కమామీషూ.... ఎప్పుడో చదివిన ఆంధ్రపత్రికా, ప్రభా.... అలాగే – ఆ అచ్చులాగే –

**నెల నెలా రెండు కథలకు, చెరో అర్థ వెయ్యిన్నూట పదహారు రూపాయలు బహుమతి!**

*శ్రీ జనార్దన మహర్షి తెలుగు చలనచిత్రరంగ రచయితగా అందరికీ సుపరిచితులు. 'వెన్నముద్దలు' రచయితగా సాహితీప్రియుల నాకట్టుకున్నారు. 'గుడి' (నవల), 'నాకు నేను రాసుకున్న ప్రేమలేఖ' (విలక్షణ రచన) – నేరుగా, పుస్తక రూపంలో ప్రచురించారు. ఆయన ప్రతీ నెలా 'రచన'లో ప్రచురింపబడే కథల (అనువాద కథ; కథాపీఠం కథలు మినహాయించి)లో రెండింటికి చెరో అర్థ వెయ్యిన్నూటపదహారు రూపాయల బహుమతి యివ్వ సంకల్పించారు. నవంబర్, 2009 'రచన'లో ప్రచురింపబడిన –* **సీతాయణం :ఇంద్రగంటి శ్రీనివాసశాస్త్రి ; చిన్న చిన్న ఆశ : సి.వి.శాస్త్రి** *– కథలను ఈ బహుమతికి అర్హమైనవిగా నిర్ణయించడం జరిగింది. బహుమతి పొందిన కథకులకు అభినందనలు!*

*బహుమతి ప్రదాత అందజేసిన చెక్కులను కథారచయితలకు పంపడం జరిగింది.* *– సంపాదకుడు*

అచ్చం చదువుతున్నానన్న తృప్తి....కొండొకచో కలిగించిన ఘనత....

ఇంతకీ, అమెరికామెడీకబుర్లు....లో కార్టూన్ (జయహో 'బాలీ') అనేలా వుంది.

శాయి వైముఖ్యంకు రంగులద్దితే ఎంత బావుండేదో....

ఇంతకీ ఎందుకింత అభిమానం నాకు...

ఓస్ యింతేనా...

*'దేహమంతా సందేహాల పుట్ట'*ని గదా సుభాషితం....

తప్పేం లేదు

మీరడగొచ్చు....

నే జవాబివ్వవచ్చు

ఇద్దరం ఓ జిల్లా వాళ్ళం

ఓ '*తాటాకు*' సాహితీ మిత్రులం

పొన్నూరులో వెలసిన భారీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని... .'యడ్లపాడు' లోని శిల్పులే చెక్కారట....ఏకశిల పైన...ఆ సమయంలో మహాత్ముడు మరణిస్తే....ఆయన చిన్న బొమ్మ...ఆ విగ్రహం మీద చెక్కేసారు.

ఇంతకీ చెప్పొచ్చేదేంటంటే...ఆయన మీదొట్టు 'నా అభిప్రాయం' సరయినదా కాదా అన్నది....'డిసెంబర్'లో ఆ శీర్షికను *'రచన'*లో చూడగలిగితే తెలుస్తుందోచ్!

*– రావెల పురుషోత్తమరావు (గుంటూరు)*

తెలుగు సినిమా గురించి ఉత్తమ పుస్తకం బహుమతి ఆంధ్ర ప్రభుత్వం *'ఆరుద్ర సినీ మినీ కబుర్ల'*కి యిచ్చారన్న వార్త ఎందరికో ఆనందం కలిగించి ఉంటుంది. కొన్ని దినపత్రికలు వ్రాసినట్లు యిది కె. రామలక్ష్మి రచన కాదు. ఈ ఆరుద్ర రచనలపై హక్కు ఆమెది. ప్రభుత్వమిచ్చే బహుమతి సొమ్ము వీరికీ, ప్రచురించిన సంస్థ క్రియేటివ్ లింక్స్‌కీ చెరి సగం.

ఇక ఆరుద్ర పుస్తకం గురించి యితర విమర్శకులు ప్రస్తావించని విషయాలు – తెలియకనో, తెలిసినా తెలియజెప్పే ఉద్దేశం లేకనో.

***తప్పులు :***

*'తలుపు తీయునంతలోన'* (పుట 93) బసవరాజు అప్పారావు (1894–1933) గీతం. అది సముద్రాల సీనియర్ వ్రాశారని ఆరుద్ర పొరబడటానికి ఒకే కారణం. నాలుగవ దశకంలో ఆ పాట సి.ఆర్. సుబ్బురామన్ స్వరపరచగా, ఆర్.బాలసరస్వతి దేవి హెచ్.ఎం. వి. కి ప్రైవేటు రికార్డు యిచ్చింది. ఆ వరస యిష్టపడ్డ భానుమతి అదే కొలతలకు తన "రత్నమాల" (1947) కొకపాట, *'నిలవ నీడ'*, సముద్రాలతో వ్రాయించుకున్నది. ఆరుద్ర ఆ సమయంలో అక్కడ ఉండి ఉంటారు. శ్రోతల కోసం సముద్రాల *'తలుపు తీయునంతలోన'* అని పునశ్చరణ చేసికొనడం విని వుంటారు.

బ్రహ్మాజీ ఎంచిన హిందీ సినిమా "తలాక్" (1958). "తలాక్ తలాక్" అన్న పేరుతో వేరే సినిమా లేదు (99). *'అయ్యో పకిడియామ'* అన్న పిచ్చి మాటలతో పాట (151) "మంగమ్మ శపథం" లోనిది కాదు. "చంద్రలేఖ" లోనిది. *'భారతభూమి'* అన్న కన్నాంబ పాట వాహినీ చిత్రంలోనిది (22). కాదన్నమాట ఆరుద్ర ఒప్పుకొని చేసిన సవరణ 50వ పుటలో వేశారు. అది నాగయ్య వ్యాసం తరువాతనే ఉండవలసింది.

అక్కినేని చిత్రం "నారద సంసారం" కాదు (39). వస్తువదే అయినా సినిమా పేరు "శ్రీకృష్ణమాయ" (1955).

***వివరణలు :***

హెచ్.ఎం.రెడ్డి మరణంతో (1960) ఆగిన "గజదొంగ", "ఎర్రకోట వీరుడు"గా (1973) విడుదలైనది.

ఫోటో వ్యాఖ్యలలో తప్పులు (వీటికి ఆరుద్రకు యే సంబంధం లేదు. పూర్తిగా ప్రచురణ కర్తకే బాధ్యులు).

తుంగల చలపతిరావు "సతీ సక్కుబాయి" (1935)లో వేసినది కృష్ణపాత్ర – నారదుడు కాదు (39). "జీవిత చక్రం" పాటల రికార్డింగ్ ఫోటోలో జైకిషన్ లేడు. సినిమా శంకర్ – జైకిషన్ల పేరుతో వచ్చినా ఆ సినిమాకు సంగీతం చేసింది శంకర్ ఒక్కడే!

"గుణసుందరి కథ" ఫోటోలో ఉన్న మగవాడు గౌరీపతి శాస్త్రి – సదాశివరావు కాదు (18), "కృష్ణలీలలు" ఫోటోలో ఉన్నది బేబి ఉమ కాదు (184).

రాజ్యం వారి "కృష్ణలీలలు" సి. పుల్లయ్య డైరెక్షన్ చేశారని ఒకచోట (184), అది ఆయన వదలుకున్నారని మరొకచోట (19) ఉన్నవి. ఆ చిత్రం తయారయింది జంపన దర్శకత్వంలో.

అచ్చుతప్పులు, మామూలుగా చూస్తే యిరవై – నిశితంగా చేస్తే నూరు ఉన్నవి.

ఆరుద్ర కబుర్ల వలన సాధారణంగా తెలియని విషయాలెన్నో తెలుస్తాయి.

"బ్రతుకు తెరువు"లో *'అందమె ఆనందం'* జూనియర్ సముద్రాల దని వచ్చినా అది మల్లాది వారిదనే అపప్రథ ఆరుద్ర తొలగించారు (93). తెలుగులో మొదటి జానపదం "బాలనాగమ్మ" (1942) అని కొందరు వ్రాసినట్లు కాదు, అవి "కనకతార" (1937), "గులేబకావళి" (1938) అని చెప్పారు (131) . తాను సన్నివేశపరంగా ఒక్క పాట వ్రాయలేదన్న విషయం (21) తాపీ ధర్మారావు తెలియచేశారన్నది ఆరుద్ర ఒప్పుకున్నారు.

చాలా బొమ్మలకు ఉన్న అందరినీ పేర్కొనకుండా.... యిది కష్టసాధ్యమే కాని అసాధ్యం కాదు.... కొందరినే పేర్కొన్నారు. ఇది యిప్పుడే చేయవీలు. పదేళ్ళ తరువాత ఎవరెవరో ఎవరు పోల్చగలరు?

"కన్యాదానం" (1954) ప్రకటన ద్వారా తెలిసిన రహస్యం – వహీదా రెహమాన్ మొదటి చిత్రం అందరూ అనుకున్నట్లు "రోజులు మారాయి" (1955), "అలీబాబా నలభై దొంగలు" (1955) కాదని!

పుస్తకం స్టిల్స్‌తో నిండుగా, ముద్రణ అందంగా ఉంది. కె.రామలక్ష్మి ముచ్చట్లో సూర్యకాంతం గురించి అన్న మాటలో, తన గురించి అందరికీ తెలిసిన నిజం నిర్భయంగా చెప్పడం బాగుంది.

ఇది తెలుగు సినిమా చరిత్ర కాదు. చరిత్రకారులకు పనికివచ్చే ఎన్నో విషయాలున్న పుస్తకం. నంది అవార్డుకి తగిన పుస్తకం.

*– వే.ఆ.కృ. రంగారావు (చెన్నయ్)*

కథాపీఠం

# ఆమె పాట

ఆలంబనతో లత పుష్పిస్తుంది.... మృదుస్పర్శతో వాద్యం రాగాలు పలుకుతుంది.... పెళ్లి ఆడదానికి ఆలంబన మాత్రమే ఐతే!

*– వసుంధర*

బాలి

రత్నాలు పాట పాడ్డం మొదలెట్టింది. పెద్ద శృతిలో వెనక హార్మోనియం మోత. ఆ పాటే బాగుంటుందో – లేక హార్మోనియం మోతే బాగుంటుందో నాకు తెలీదు. అయితే అలా రెండూ ఉండటం నా కెంతో ఇష్టంగా ఉండేది. రత్నాలు ఉదయమన్నా పాడుతుంది. లేక సాయంత్రమన్నా పాడుతుంది. ఆమె అలా పాడుతున్నపుడు ఆమెకు దగ్గర్లో స్టూలు మీద కూచుని ఆమెనూ, హార్మోనియంనూ చూడ్డం నాకు సరదా! అయితే ఇపుడు నా మనసు మనసులో లేదు. నడుముకున్న తడి టవల్ తలుపు రెక్క మీద పడేసి గబగబ నిక్కర్ వేసుకొని, ఇంత క్యూటికూర పౌడర్ని చేతిలో వేసుకొని ఆదరా బాదరా ముఖానికి పట్టిస్తున్నాను. మా అమ్మ వంటింటి లోంచి తొంగి చూసింది.

"ఏమిట్రా? ఆ పౌడర్ వేసుకోవడం – సున్నం రాసుకున్నట్టుగా! నేను వస్తున్నా ఉం"డంటూ చేతిలోని పనిని అక్కడే వదిలి, తన కొంగుతో నా ముఖాన్ని అడ్డదిట్టంగా అంటిన పౌడర్ను సరిచెయ్యడం మొదలెట్టింది. పాట అయిపోతోందేమోనని ఓ పక్క నాకు భయం.

"అబ్బా! పాట ఇంతలో అయిపోదులేరా! జుట్టు దువ్వుకొని వెళ్లు" అంది అమ్మ.

పౌడర్ ముఖానికీ, మెడకీ సర్దింది. పాపిడి తీసి, జుట్టుని నొక్కి చెదిరిపోకుండా దువ్వడం పూర్తి చేసింది.

అద్దంలో చూసుకున్నాను. 'బాగానే ఉన్నానులే' అని పక్కింటి వేపు పరుగు తీశాను. ఆ ఇల్లు చాలా పెద్దది. వీధి వేపు గేటు వెనక ఎక్కడో ఉంటుంది. అందులోంచి మళ్ళీ ముందుకు రావాలి. కిటికీలోంచి రత్నాలు కనిపిస్తోంది.

రత్నాలు నల్లగా ఉంటుంది. కళ అయిన ముఖం. అందమైన పలువరుస. వత్తయిన జుట్టు. జడ అల్లి చివర్ని రిబ్బన్ ముక్కతో ముడి వేస్తుంది. చెవుల మీదకు జుట్టు పరచడం వల్ల చెవులు కొంచెం కొంచెం మధ్యలో నుండి కనిపిస్తాయి. చెవులకు పెట్టిన లోలక్కులు భుజాల వరకూ వేలాడుతూంటాయి. ఆ లోలక్కుల మధ్య నెమలి పింఛపు డిజైన్లు. బుర్ర అటు ఇటు ఊపినపుడల్లా ఆ లోలక్కులు తమాషాగా ఊగుతుంటాయి. పక్క పాపిడి తీసి వెంట్రుకలు చెదరకుండా – చెంప పిన్నులు పెడుతుంది. లంగా, ఓణి, బుట్ట రవికె – భుజాల దగ్గర ఎత్తుగా!

మధ్యలో పాట ఆపి, "వచ్చేశావేట్రా! – నా పాటంటే నీకెంత ఇష్టమో!" అంది ఆనందంగా.

"వచ్చేశాను – పాడుతున్నావుగా" అన్నాను.

ఆమె పాటకు నేను ముఖ్యమైన శ్రోతను.

హార్మోనియం మెట్ల మీద ఆమె వేళ్ళు తిరిగి కదలడం మొదలయ్యాయి.

ఎప్పుడూ నేను కూచునే బల్లను హార్మోనియంకు దగ్గరగా లాక్కున్నాను. అది తొక్కుడు హార్మోనియం – రెండు కాళ్ళతో తొక్కుతూ, రెండు చేతుల్తో మెట్లను నొక్కాలి. అలాంటి హార్మోనియం అంతవరకూ నేనెక్కడా చూడలేదు. ఆమె గాత్రంలోని మాధుర్యం, శృతులు కన్నా రత్నం నోరు సాగతీసుకోవడం – గొంతెత్తి అరవడం – దీని అరుపుతో పోటీ పడ్డట్టు హార్మోనియం శృతి – పాట అలాగే పాడాలేమోనని నాకు అనిపించడం – పాటలన్నీ పాడాక చెంబుడు నీళ్ళు తాగడం – గొప్ప ఫీలింగ్గా ఉండేది ఆ రోజుల్లో.

అలా చూస్తున్న కొద్దీ – వింటున్న కొద్దీ నాకూ ఆ పాటలు కంఠతా వచ్చేస్తున్నాయి.

*"లంబోధర లకుమికరా –*

*అంబాసుత అమర విజయ"* – అనే గణపతి స్తుతి ఎత్తుకుందంటే పాటలు పాడ్డం మొదలెట్టినట్టు.

ఇక రెండో పాట –

*"చిన్ని కృష్ణా – పొన్ని కృష్ణా – వన్నెల కృష్ణా!!*

*నీ గోవులన్ని తోలుకొని వేగమె రావా*

## పురస్కారం వివరాలు

ప్రత్యేక న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన కథలకు 'కథాపీఠం పురస్కారం' (రు.1,116/-) అందజేస్తున్నాము. దీంతోపాటుగా ఒక జ్ఞాపిక కూడా కథారచయితకు పంపడం జరుగుతోంది.

ఈ శీర్షికకు పరిశీలనార్థం కథలను ప్రత్యేకించి పంపవచ్చు. మాకు ప్రచురణార్థం అందిన కథల నుంచి కూడా ఈ పురస్కారానికి కథలను ఎంపిక చేయడం జరుగుతోంది.

ఈ పురస్కారాన్ని ఎవరైనా తమ తరపునగానీ, తమవారి తరపునగానీ అందజేయ వచ్చును. అందుకుగాను **రు.1500/-** పంపవలసి ఉంటుంది.

- సం.

*భల్ బాగుగ రావా - "చిన్ని"*

*అహాఁ అహా అందాలే నల్లని కృష్ణా*

*మురిపెముగా వేణువుని ఊదుము కృష్ణా.*

*నీ గోవులన్నీ తోలుకొని వేగమెరావా...."*

ఇది నాకెంతో ఇష్టమైన పాట. బొంగరంలా తల ఆడిస్తూ - విపరీతమయిన గమకాలతో పాడుతుంది. నా ముఖంలోని చిరునవ్వు ఆమె కింకా ఆనందాన్ని ఇస్తుంది కాబట్టి ఇంకా ఎంతో హుషారుగా పాడుతుంది.

ఆ తరువాత ఏదో జావళీ -

చివరిది ముక్తాయింపు పాట. అదిపుడే నేర్చుకుంటోంది. ఆ పాటలూ - ఆ హార్మోనియం మోతా - మా వీధి కంతా పరిచయమే! పాటలు పొద్దం ఆపిందంటే ఆ ఇంట్లో వాళ్ళు తప్ప - ఆ వీధి వారంతా 'హమ్మయ్య!' అనుకుంటారు. బ్రిడ్జి మీద నుండి రైలు వెళ్ళినంత ఆనందం. అయితే నాకు అలా కాదు. హార్మోనియం మెట్ల మీద ఆమె వేళ్లు తమాషాగా కదలడం - ఆ వెంటనే ఆమె నోట్లోంచి వచ్చే ధ్వనీ వింతగా, ఎప్పటికప్పుడు కొత్తగా ఉండేవి.

రత్నాలు పాడుతున్నంతసేపూ, వాళ్ళ అమ్మ, అమ్మమ్మ గుమ్మం అవతలవేపు నుండి అటు ఇటు తిరుగుతూ ఏదో పని చేసుకుంటూ మధ్య మధ్య లోనికి తొంగిచూస్తూ సరదాగా ఉండేవారు. ఎందుకంటే అలా రోజూ సాధన చెయ్యడం వల్ల, లేక వీలుచిక్కినపుడల్లా సాధన చెయ్యడం వల్ల, రత్నాలుకు చేయబోయే పెళ్ళిచూపుల వేడుకల్లో పిల్లాడు మెచ్చుకుని అదొక మైనస్ పాయింట్‌గా ఆమెలో గ్రహిస్తాడని!

రత్నాలుకు సంగీతం నేర్పే టీచర్ పేరు భోగం రమణగారు. రెండు రోజులకోమారు సైకిల్ మీద వచ్చేవారు. నోట్లో చుట్ట, ఛామనఛాయ, పెద్ద ముఖం, చెవులకు ఎర్రరాళ్ళ దుద్దులు, పంచెకట్టు మీద కళ్లీ లాల్చీ. రత్నాలుకు అప్పటి వరకూ నేర్పిన పాటలు మరొక్కమారు హార్మోనియం మీద విని, కొత్త పాట ఒక్కో చరణం నేర్పి మళ్ళీ దాన్నే తిరిగి వల్లెవేయించి, వాళ్ళమ్మమ్మ తెచ్చిన వేడి కాఫీ తాగి, పిల్ల గొప్పగా పాడుతోందని ఆనందపరచి శెలవు తీసుకునేవారు.

రోజులు గడుస్తున్నాయి. రత్నాలుని చూడ్డానికి పెళ్ళివారు బొబ్బిలి నుంచి వస్తున్నారని వాళ్ళమ్మ ఓ రోజు చాటింది. ఆ సాయంత్రమే చాలామంది గుర్రపు బళ్ళల్లో దిగారు. ఆ ఇల్లంతా హడావుడి. మా వీధింతా హడావుడి. ఆడంగులందరూ గోడల పక్కల నుండి, అరుగుల మీద నుండీ పెళ్ళికొడుకునీ, అతని బంధువులనూ చూస్తున్నారు. రత్నాలును నాకు బాగా తెలుసు కాబట్టి, రత్నాలును




(మిగతా భాగం పత్రికలో చదవండి)

# రాచకొండ రచనా పురస్కారం

**రా**చకొండ విశ్వనాథశాస్త్రిగారి రచనా మార్గాన్ని అనుసరించి కథా రచనలు చేసిన, చేస్తూ ఉన్న రచయితలకి ప్రతియేటా పురస్కారంగా 5000 రూ॥; దారి, వసతి ఖర్చులకుగాను 1000 రూ॥ - వెరసి అక్షరాల 6000 రూ॥ ఇవ్వటానికిగాను "*రాచకొండ రచనా పురస్కార సమితి*" ఏర్పడింది. దీనికి అధ్యక్షులు కాళీపట్నం రామారావుగారు, కార్యదర్శి '*రచన*' శాయి గారు, కోశాధికారి కవనశర్మగారు. ప్రతీ సంవత్సరం సాహితీ అభిమానులు సూచించిన పేర్లను పరిశీలించి పై ముగ్గురు పురస్కారం ఎవరికివ్వాలన్నది నిర్ణయిస్తూ వస్తున్నారు. ఇప్పటికి 1998లో భూషణం గారికి; 1999లో (శ్రీమతి) బీనాదేవిగారికి; 2000లో పతంజలి గారికి; 2001లో కేతు విశ్వనాథరెడ్డిగారికి; 2002లో డా॥ కేశవరెడ్డిగారికి; 2003లో వివినమూర్తిగారికి, 2004లో సొదుం జయరాంగారికి; 2005లో సింగమ నేని నారాయణగారికి; 2006లో "అర్నాద్"గారికి; 2007లో తుమ్మేటి రఘోత్తమ రెడ్డిగారికి 'రాచకొండ రచనాసాగరం' ఆవిష్కరణ సందర్భంగా జూలై 30, 2007న అంట్యాడ అప్పలనాయుడుగారికి, 2008లో తాడిగిరి పోతరాజుగారికి, 2009లో యం.రామకోటిగారఇరికి ఈ పురస్కారాలు ఇచ్చాం. 2010కి గానూ *'డి.వెంకట్రామయ్యి'* *గారు* ఈ పురస్కారానికి ఎంపిక చేయబడ్డారు. **14 ఫిబ్రవరి, 2010** (ఉదయం పది గంటలకు)న **శ్రీకాకుళంలో కథా నిలయం వార్షికోత్సవం** నాడు జరిగే సభలో ఈ పురస్కారం అందజేయడం జరుగుతుంది.

### తెలుగు కథాభిమానులకో విన్నపం

ఈ పురస్కార నిధి విషయంలో మీకు తోచిన సహాయం అందజేయమని అర్థిస్తున్నాం. చెక్కులు, డ్రాఫ్టులు "*రాచకొండ రచనా పురస్కారం*" పేరిట, "*శ్రీకాకుళం*"లో చెల్లింపబడే విధంగా, పంపమని కోర్తున్నాం. మాలో ఎవరికైనా మీరు నేరుగా మీ విరాళం అందించవచ్చు.

కాళీపట్నం రామారావు
విశాఖ బ్యాంక్ 'ఎ' కాలనీ; శ్రీకాకుళం - 532 001

వై.వి.ఎస్.ఆర్.ఎస్.తల్పశాయి
1-9-286/2/P; విద్యానగర్; హైదరాబాద్ - 500 044

కవన శర్మ; H.No. 53, 6th Main ;తాతానగర్, కొడిగె హళ్ళి;
సహకార్ నగర్ (పోస్ట్); బెంగుళూరు - 560 092



కథాపీఠం

# కమ్యూనిస్ట్ కజిన్స్

*అమ్మ, నాన్నా అనుబంధం మాత్రమే కాదు, పదవులు కూడా అని గుర్తిస్తే – విశ్వమానవ సౌభ్రాతృత్వంతో జగతికి ప్రగతి తథ్యం!*

*– వసుంధర*

## జీవితం!

మనం దానిని ప్రేమించగలిగేటంత దగ్గరగా చూస్తే తప్ప, చరిత్ర అంటే మనమే కదా అని మనకు బోధపడదు. నేను కృష్ణా జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రోజుల నాటి సంగతులివి. ఘంటశాలలో బౌద్ధ శిథిలాలు, బందరులో దచ్చి సమాధులు – ఈ రెండింటి వద్ద కొంత సమయం గడిపినప్పుడు నేను చాలా 'తాజా' అయిపోయే వాణ్ని. ఇప్పటికీ కూడా అటువంటి జ్ఞాపకమే నాకు అక్కడ పనిచేసే రోజుల్లో కలిసిన – మనోహరి కూడా!

ఓ డిసెంబరు నులివెచ్చని పగటిపూట బెజవాడలో ఒక చిన్న ఇష్టాగోష్టి వంటి చోట మొదటిసారి ఆమెను నేను చూశాను – కాదు విన్నాను. ఇప్పటిలా టివిలు లేని ఆ రోజుల్లో తరుచూ నేను విజయవాడ ఆకాశవాణిలో వినే లలిత గీతాలు, ఆ రోజు నేరుగా గాయకులు పాడుతుంటే వినే అవకాశం, నాకు ఆ గోష్టిలో కలిగింది. ఓ అరవై డెబ్బై మంది పట్టే చిన్న హాలులో జరిగిన ఆ కార్యక్రమంలో ఓ ముగ్గురు గాయకులకు ఆమె తన గాత్ర సహకారం అందించి, యుగళ గీతాలు ఆలపించింది. ఆ రోజు హార్మోనియం, ఫ్లూట్, తబలా తప్ప పెద్ద వాద్యాలు కూడా అక్కడ లేవు. ఇప్పటికీ నాకు గుర్తే – ఆరుద్ర గీతమది.

*'వెలిగించవే.... చిన్న వలపు దీపం*
*నాపైన ఎందుకో*
*ఇంత కోపం....'*

అంటూ సాగిన ఆ పాటలో మనోహరి గొంతులోని మాధుర్యం నాకు చాలా కాలం గుర్తుండి పోయింది.

ఆ రోజు నా భార్య శశికళకు నా కంటే ఎక్కువగా మనోహరి, ఆమె పాటలు నచ్చాయి. తను మనోహరిని బంగళాకు తీసుకు వెళ్ళి మరికొన్ని పాటలు పాడించుకొని *'నా పర్సనల్ ఆల్బమ్ కోసం'* అంటూ ఆమెతో ఫోటో తీయించుకొని ఫలహారాలు అవీ పెట్టి మెచ్చుకుని మరీ తనను పంపింది.

సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటూ గవర్నమెంట్ కాలేజీలో బి.ఎ మొదటి సంవత్సరం చదువుతున్నానని, రేడియోలో క్యాజువల్ గాయనిగా అప్పుడప్పుడూ పాడుతుంటానని ఆమె చెప్పింది. చకితుల్ని చేసే అందం కాదేమో కాని, మొదటిసారి చూసినప్పుడు మరోసారి చూడాలనిపించే ఒడ్డూ పొడుగూ – ఆకర్షణ ఆమెది. ప్రత్యేకించి రాగి రంగులోని ఆమె మేని ఛాయ మనోహరి విలక్షణత. ఆ తర్వాత కొన్ని రోజులు పాటు ఆమె పాటలు తన స్వరంలోనే, జ్ఞాపకాలుగా గడుపుతూ ఉండగా, చాలా వాటిలా కొన్నాళ్లకు అది గతమైపోయింది.

ఒకరోజు నేను ఆఫీసుకు వెళ్తుండగా బందరు కలెక్టరు ఆఫీసు గేటు వద్ద, కమ్యూనిస్టు విద్యార్థి సంఘాలు చేస్తున్న ధర్నా వద్ద, మరో ఐదారుమందితో కలిసి ఆమె పాట పాడుతూ కన్పించింది. మళ్లీ నా జ్ఞాపకాల్లో కొన్నాళ్లు మనోహరి నిలచి క్రమంగా కనుమరుగైంది.

చాన్నాళ్ళకు హైదరాబాద్ సచివాలయంలో ప్రభుత్వ ఉద్యోగినిగా ఫైళ్లతో మనోహరి కన్పించింది. పెళ్లి చేసుకుంది. ఆ తర్వాత సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల ప్రతినిధిగా కూడా కొన్నాళ్లు ఉంది. ఆమెకు అప్పుడు ఒక కొడుకు కూడా. చూస్తుండే వాణ్నిగాని ఎందుకో మనోహరిని *'పాటలు ఇంకా పాడుతున్నావా?'* అని అడగలేకపోయాను. బ్రతుకు పోరాటంలో ఎక్కువ మందిలో ఉండే కళ ఒక జ్ఞాపకంగా మిగిలిపోతుంది. మనోహరి విషయం కూడా అంతే కావచ్చు.

ఆ తర్వాత రాష్ట్రం బయట ఎక్కడెక్కడికో నాకు పోస్టింగులు.

తిరిగి తిరిగి చివరికి ఓ ఐదేళ్లపాటు బంగ్లాదేశ్‌లో ఓ యు.ఎన్.ఒ. ప్రాజెక్టులో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**జాన్సన్ చోరగుడి**


శ్రీ శర్మ కవన విజయం
సప్తతి తరణ సందర్భం
సెప్టెంబర్ 23, 2009


మా కుటుంబం
కవన శర్మ


కోతి రాతలు
కవన శర్మ


యవనిక